


తరంగాలు

రిపోర్టర్లు కావలెను

అతి తక్కువ కాలంలో తెలుగు రాష్ట్రాల్లో అత్యంత ప్రజాదరణ పొందుతున్న 'తరంగాలు' జాతీయ దినపత్రిక నందు పనిచేయుటకు తెలంగాణ, ఆంధ్రప్రదేశ్‌లోని అన్ని జిల్లాలోని అన్ని మండలాల నుండి రిపోర్టర్లు కావలెను.

సంప్రదించండి...

94949 23460



# గ్రామాలు పరిశుభ్రంగా ఉంటేనే ప్రజల ఆరోగ్యం బాగుంటుంది





- ●పచ్చదనం పై విద్యార్థులకు అవగాహన కల్పించిన కలెక్టర్.
- ●ప్లాస్టిక్ వాడకంతో వచ్చే దుష్ప్రభావాలపై ప్రజల్లో అవగాహన కల్పించాలి...
- ●సీజనల్ వ్యాధులు ప్రబలకుండా జాగ్రత్తలు తీసుకోవాలి..
- ●ఇల్లందలో ఘనంగా ఆచార్య జయశంకర్ సార్ జయంతి వేడుకలు
- ●ఆచార్య జయశంకర్ గొప్పతనాన్ని వివరించాలి.
- ●వరంగల్ జిల్లా కలెక్టర్ డాక్టర్ సత్య శారదా

2

తరంగాలు/వరంగల్ జిల్లా బ్యూరో:గ్రామాలు పరిశుభ్రంగా ఉంటేనే ప్రజలు ఆరోగ్యంగా ఉంటారని వరంగల్ జిల్లా కలెక్టర్ సత్య శారద అన్నారు.తెలంగాణ ప్రజలు సీజనల్ వ్యాధుల బారిన పడకుండా సురక్షితంగా జీవించాలనే లక్ష్యంతో రాష్ట్ర ప్రభుత్వం నిర్వహిస్తున్న స్వచ్ఛదనం-పచ్చదనం రెండవ రోజు వరంగల్ జిల్లా కలెక్టర్ డాక్టర్ సత్య శారదాదేవి వర్ధన్నపేట మండలంలోని ఇల్లందలో కార్యక్రమాన్ని ఆకస్మికంగా తనిఖీ చేశారు.ముందుగా ప్రభుత్వ పాఠశాలలో ఏర్పాటుచేసిన ఆచార్య జయశంకర్ సార్ జయంతి వేడుకల్లో పాల్గొని విద్యార్థులతో కలిసి సారు చిత్రపటానికి పూలమాలలు వేసి ఘన నివాళులర్పించారు. ఈ సందర్భంగా కలెక్టర్ సత్య శారదాదేవి మాట్లాడుతూ... జయశంకర్ సార్ జీవిత చరిత్ర ఆయన గొప్పతనాన్ని ప్రతి విద్యార్థికి తెలిసేలా ఉపాధ్యాయులకు సూచించారు. పరిశుభ్రత-

## ఉద్యమ స్ఫూర్తి ప్రదాత ఆచార్య జయశంకర్




జయశంకర్ చిత్రపటానికి నివాళులు అర్పించిన నగర మేయర్ గుండు సుధారాణి...

వరంగల్ జిల్లా బ్యూరో తరంగాలు: ఉద్యమ స్ఫూర్తి ప్రదాత ఆచార్య జయశంకర్ అని నగర మేయర్ గుండు సుధారాణి అన్నారు.తెలంగాణ రాష్ట్ర స్వాప్నికుడు, సిద్ధాంతకర్త ప్రొ. జయశంకర్ 91వ జయంతిని పురస్కరించుకుని బల్దియా ప్రధాన కార్యాలయం లోని

2

## పాత్రికేయ వృత్తికే సిరిమల్ల ఆదర్శం



శాలువాతో సత్కరించి,మెమోంటో అందించిన ప్రెస్‌క్లబ్ కార్యవర్గం

తరంగాలు /హన్మకొండ ప్రతినిధి: ఇండియాటుడే పూర్వ ప్రతినిధి, మల్టీ మీడియా ఇండిపెండెంట్ సీనియర్ ఫ్రీలాన్స్ జర్నలిస్ట్, డాక్టర్ ఎస్.వెంకట నారాయణ గ్రేటర్ వరంగల్ ప్రెస్ క్లబ్‌లో

2

## ఆచార్య జయశంకర్ చిర స్మరణీయులు

### జిల్లా కలెక్టర్ డాక్టర్ సత్య శారదా

2

## మానవతా విలువలకు అద్దం పడుతున్న మహబూబాబాద్ జిల్లా పోలీసులు



తరంగాలు -మహబూబాబాద్: మహబూబాబాద్ జిల్లా ఎస్పీ సుధీర్ రాంనాథ్ కేకన్ ఐపీస్ ఆదర్శలతో జిల్లా పోలీస్ యంత్రాంగం ముందుకు పోతున్నారు.మహబూబాబాద్ జిల్లాలో ప్రతీ పోలీస్ స్టేషన్ పరిధిలో కనీస అవసరాలు లేని వారికీ సహాయం చేస్తూ

2

## డిజిపి చేతుల మీదుగా ప్రశంస పత్రాలు అందుకున్న పోలీస్ అధికారులు



2

## వరంగల్ సమగ్ర అభివృద్ధికి ప్రత్యేక చర్యలు

- ●ఈ నెలలోనే నర్సంపేట ప్రభుత్వ మెడికల్ కాలేజీని ప్రారంభిస్తాము..
- ●ఆగమ శాస్త్ర ప్రకారం భద్రకాళీ దేవస్థానం అభివృది
- ●టెక్స్ టైల్ పార్కులో కంపెనీల ఏర్పాటు,ఉద్యోగ కల్పనపై సమీక్ష..
- ●మారుమూల ప్రాంతాలలో వైద్య సేవలు..
- ●వరంగల్ జిల్లా నగర అభివృద్ధిపై సమీక్షించిన మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి...



వరంగల్ జిల్లా బ్యూరో తరంగాలు:వరంగల్ నగర సమగ్ర అభివృద్ధికి ప్రభుత్వం ప్రత్యేక చర్యలు తీసుకుంటుందని ప్రభుత్వ ఆలోచనలకు అనుగుణంగా అధికారులు పని చేయాలని ఉమ్మడి వరంగల్ జిల్లా ఇన్-చార్జ్ మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి, అధికారులను ఆదేశించారు.సచివాలయంలోని తన కార్యాలయంలో మంగళవారం నాడు వరంగల్

3

# గ్రామాలు పరిశుభ్రంగా ఉంటేనే ప్రజల ఆరోగ్యం బాగుంటుంది





(మొదటి తరువాయి) పచ్చదనం ప్రాముఖ్యతను విద్యార్థులను అడిగి తెలుసుకున్నారు. ప్లాస్టిక్ వాడకం వల్ల కలిగే అనర్థాలు, ప్రాణకోటికి మొక్కలే జీవనాధారం అని వివరించారు. ప్రతి విద్యార్థి పుట్టినరోజు మొక్కను నాటి సంరక్షించవలసిన బాధ్యత తీసుకునేలా చర్యలు చేపట్టాలని ఉపాధ్యాయులను ఆదేశించారు. గ్రామాలలో సీజనల్ వ్యాధులు ప్రబలకుండా ముందస్తు జాగ్రత్తలు తీసుకోవాలని అధికారుల ఆదేశించారు. అనంతరం పాఠశాల ఆవరణంలో కలెక్టర్, జెడ్పి సీఈఓ రామిరెడ్డి తో కలిసి మొక్కలు నాటారు. సెర్ప్ క్షేత్రస్థాయి సిబ్బందితో మహిళా శక్తి కార్యక్రమాల ప్రగతిని అడిగి తెలుసుకున్నారు. సంఘం బయట ఉన్న మహిళలందరినీ గుర్తించి వెంటనే సంఘాలలో చేర్పించవలసిన బాధ్యత వివో ఏ ల దేనని, సీసీ, ఏపీఎంలను ఆదేశించారు. అనంతరం వాటర్ ట్యాంక్ ని పరిశీలించి పలు సూచనలు చేశారు. కార్యక్రమంలో జెడ్పి సీఈఓ రాంరెడ్డి, పిఆర్ అండ్ ఆర్డబ్ల్యూఎస్ ఈ ఈ లు ఎస్ఇ లు వర్ధన్నపేట తాసిల్దార్ విజయ సాగర్ ఎంపీడీవో వెంకటరమణ ఎంపీఈవో ధనలక్ష్మి ఏపీఎం వేణు ఏపీఓ నాగేశ్వరరావు ఈసీ రాజు సీసీ గోలి కొమురయ్య జిపి కార్యదర్శి రామారావు వివిధ శాఖల అధికారులు పాఠశాల గ్రామైక్య సంఘాల అధ్యక్ష కార్యదర్శులు వివో ఏలు ఆశ అంగన్వాడి కార్యకర్తలు పాఠశాల ఉపాధ్యాయులు విద్యార్థులు పాల్గొన్నారు.

# పాత్రికేయ వృత్తికే సిరిమల్ల ఆదర్శం

(మొదటి తరువాయి) చేశారు. గ్రేటర్ వరంగల్ ప్రెస్ క్లబ్ అధ్యక్షుడు వేముల నాగరాజు అధ్యక్షతన జరిగిన కార్యక్రమంలో ఆయన మాట్లాడుతూ మారుతున్న కాలాన్ని బట్టి జర్నలిజంలో కూడా మార్పులు సంభవిస్తున్నాయని,ఇపుడు డిజిటల్ మీడియాదే హవా అని అన్నారు. పలువురు జర్నలిస్టులు అడిగిన సందేహాలకు ఆయన తనదైన శైలిలోసమాధానాలిచ్చారు.పలు అంతర్జాతీయ అంశాలపై మాట్లాడారు.ఏ దేశమైనా సరే భారతదేశంతో మంచి సంబంధాలు పెట్టుకోకపోతే మనుగడ కష్టం అని వ్యాఖ్యానించారు. ఈ సందర్భంగా తాజాగా బంగ్లా పరిణామాలపై ఆయన మాట్లాడారు.బంగ్లాదేశ్‌లో ఏ పార్టీ వారు వచ్చినా భారత్‌తో స్నేహపూర్వకంగా ఉండాల్సిందేనని అన్నారు.బంగ్లాదేశీయులు లండన్‌లో రెస్టారెంట్లు పెట్టుకున్నారని.. అయితే పాకిస్తానీయులైనా, బంగ్లాదేశీయులైనా ఇండియన్ రెస్టారెంట్‌పేరుతో నడిపిస్తారని పేర్కొన్నారు.ఎందుకంటే భారతదేశం అంటే ప్రపంచమంతా తెలుసు అని.. బంగ్లా పేరు చెబితే ఎవరికి తెలియదని.. ఎవరూ రారని అన్నారు. ఇండియా పేరు చెబితేనే అక్కడ మనుగడ ఉంటుందని స్పష్టం చేశారు. బంగ్లా అల్లర్లతో మనకు ప్రమాదం ఏమీ ఉండదని.. అయినా మనం జాగ్రత్తగా ఉండాలని సూచించారు. బంగ్లా అల్లర్లతో ప్రధాని షేక్ హాసీనా నేరుగా ఇండియాకు వచ్చారని.. కానీ, ఇక్కడ ప్రధానిని కానీ, ఎవరినీ కలువలేదని పేర్కొన్నారు. నేషనల్‌సెక్యూరిటీ అడ్వయిజర్ మాత్రమే వెళ్లి ఆమెతో మాట్లాడారని చెప్పారు. ఆమె కుమారుడు అమెరికాలో ఉన్నాడని.. షేక్ హాసీనా తన కొడుకు దగ్గరికి వెళుతుందా..ఇంగ్లండ్ వెళుతుందా.. లేక ఇక్కడే ఉంటుందా తెలియదని పేర్కొన్నారు. షేక్ హాసీనా మంచి మనిషి అని.. అయితే 15 ఏళ్లపాటు రాజ్యం పాలించిన క్రమంలో కొన్ని వర్గాల నుంచి వ్యతిరేకత రావడంసహజమని అన్నారు. బంగ్లాతో మనకు ఏమవుతుందోనని భయపడాల్సిన అవసరం లేదని స్పష్టం చేశారు.“చంద్రబాబు జీవిత చరిత్ర రాస్తున్నా”ఈ నెల 22 నుంచి రెండు వారాల పాటు ఏపీలోని అమరావతికి వెళుతున్నానని.. ఏపీ ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు జీవిత చరిత్ర రాయబోతున్నానని వెల్లడించారు. ఈసందర్భంగా ఆయన వృత్తిపరంగా దేశ ప్రధానులతో తనకున్న అనుభవాలను పంచుకున్నారు. అనంతరం ప్రముఖ జర్నలిస్ట్ డాక్టర్ ఎస్.వెంకటనారాయణ ను ప్రెస్ క్లబ్ కార్యవర్గం శాలువాతో సత్కరించి, మెమోంటో అందించి గౌరవించింది. కార్యక్రమంలో గ్రేటర్ వరంగల్ ప్రెస్ క్లబ్ కోశాధికారి అమర్, ఉపాధ్యక్షుడు గోకారపు శ్యాం, జాయింట్ సెక్రెటరీ విష్ణువర్ధన్, పూర్వ ప్రెస్ క్లబ్ అధ్యక్షులు గడ్డం కేశవమూర్తి, పిన్నా శివకుమార్, పీవీ.మదన్ మోహన్, నేతలు వల్లాల వెంకటరమణ, చిలుముల్ల సుధాకర్, వేముల సదానందం, మెండు రవీందర్, సీనియర్ జర్నలిస్టులు, వరంగల్ జిల్లా పరిషత్ మాజీ ఛైర్మన్ సాంబారి సమ్మారావు,

# మానవతా విలువలకు అద్దం పడుతున్న మహబూబాబాద్ పోలీసులు

(మొదటి తరువాయి) మానవత్వం చాటుకుంటున్నారు.నరసింహులపేట పోలీస్ స్టేషన్ పరిధిలో ఒక అందునికి ఇల్లు కట్టించి,బియ్యం కిరాణా వస్తువులు అందిచి ఆదర్శంగా నిలిచారు. ఇప్పుడు డోర్నకల్ పోలీస్ స్టేషన్ పరిధిలో ఎవరు పట్టించుకోని స్థితిలో ఉన్న వృద్దురాలికి అండగా నిలిచారు.ఇంటికి కనీసం కరెంటు కూడా లేకుండ చీకటిలో మగ్గుతున్న వృద్దురాలి ఇంట్లో డోర్నకల్ సీఐ, ఎస్.ఐ వెలుగు నింపారు.తప్పు చేస్తే శిక్షించడమే కాదు ఆపదలో ఉన్న వారికి ఆపన్న హస్తం అందిస్తూ మానవతా విలువలకు అద్దం పడుతున్నారు మహబూబాబాద్ పోలీసులు.చిన్న గూడూరు లో ఎలాంటి ఆధారం లేని 103 సంవత్సరాల వృద్దురాలికి ఎస్.ఐ ఝాన్సీ బియ్యం,కిరణం కట్టుకోడానికి చీరలు అందించారు. మంగళవారం గార్ల మండలంలో నివాసం ఉంటున్న వల్లపూదాసు ధనలక్ష్మి, ఇటీవల తన భర్త చనిపోగా, రోజు గడవక దీననీయ పరిస్థితులో ఉన్నందున మహబూబాబాద్ జిల్లా ఎస్పీ సుధీర్ రాంనాథ్ కేకన్ ఐపీస్ నేతృత్వం లో గార్ల ఎస్.ఐ జీనాథ్ కుమార్, బయ్యారం సీఐ రవి కుమార్ సహృదయం తో 50 కిలోల బియ్యం తో పాటు 10 వేల రూపాయలు అందించి బాధిత కుటుంబాలకు బాసటగా నిలిచారు.

# ఆచార్య జయశంకర్ చిర స్మరణీయులు



వరంగల్ జిల్లా బ్యూరోతరంగాలు:తెలంగాణ ప్రజల్లో ఉద్యమ స్ఫూర్తిని రగిల్చిన మహనీయుడు,స్ఫూర్తిదాయకమైన వ్యక్తి ప్రొఫెసర్ జయశంకర్ సార్ అని జిల్లా కలెక్టర్ డాక్టర్ సత్యశారదా అన్నారు.తెలంగాణ రాష్ట్ర స్వాప్నికుడు,సిద్ధాంతకర్త ప్రొ. 91వ జయంతిని పురస్కరించుకుని జిల్లా కలెక్టరేట్ సమావేశ మందిరంలో మంగళవారం జరిగిన కార్యక్రమం లో కలెక్టర్ విద్యార్థులతో కలసి పాల్గొని ఆయన చిత్రపటానికి పూలమాల సమర్పించి ఘనంగా నివాళులర్పించారు.ఈ సందర్భం గా కలెక్టర్ మాట్లాడుతూ స్వరాష్ట సాధన కోసం నిరంతరం పరితపించిన మహనీయుడు, మలి దశ తెలంగాణ ఉద్యమం లో ఆయన పాత్ర మరువలేనిదని ప్రత్యేక తెలంగాణ ఉద్యమాన్ని 6 దశాబ్దాలు సజీవంగా ఉంచిన ఘనత ఆయనకే దక్కుతుందని అన్నారు.తెలంగాణ రాష్ట్రం కోసం జయశంకర్ సార్ చేసిన కృషి, త్యాగాన్ని తెలంగాణ ప్రజలు సదా స్మరించుకుంటారని, అన్నారు. విద్యార్థులుజన్మదినం జ్ఞాపకంగా వారి నామకరణంతో మొక్కను నాటినచో మొక్క ఎదుగుతున్న కొద్దీ విద్యార్థులలో గొప్ప ఆలోచనలు ఎదుగుతారని అన్నారు.ప్లాస్టిక్ ఉపయోగం వలన భూసారం యొక్క ఉనికిని కోల్పోయే ప్రమాదం ఉందని అన్నారు. ప్లాస్టిక్ కు ప్రత్యామ్నాయంగా పేపర్, జ్యూట్ సంచులు వాడేలాఉత్వ పాఠశాలల విద్యార్థినీ విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

# ఉద్యమ స్ఫూర్తి ప్రదాత ఆచార్య జయశంకర్

(మొదటి తరువాయి)




కౌన్సిల్ హాల్ లో ఏర్పాటు చేసిన కార్యక్రమం లో మేయర్ పాల్గొని ఆయన చిత్రపటానికి పూలమాల సమర్పించి నివాళులర్పించారు.ఈ సందర్భం గా మేయర్ మాట్లాడుతూ...తెలంగాణ రాష్ట్రం కోసం జయశంకర్ సార్ చేసిన కృషి, త్యాగాన్ని తెలంగాణ ప్రజలు సదా స్మరించుకుంటున్నారని రాష్ట్ర ప్రభుత్వం ఆయన జన్మదినాన్ని అధికారిక కార్యక్రమం గా నిర్వహించడానికి ఆదేశాలు జారీ చేయడం జరిగిందని తెలంగాణ రాష్టం సాధించాలనే సంకల్పం తో నాడు ఉమ్మడి రాష్ట్రంలో తెలంగాణ పట్ల కొనసాగుతున్న వివక్షను ప్రజల్లోకి తీసుకెళ్లడానికి శక్తి వంచన లేకుండా కృషి చేశారని జయశంకర్ సార్ ఉద్యమ స్ఫూర్తిని, ఆయన ఆశయ సాధన ను కొనసాగించాల్సిన అవసరం ఉందని స్వరాష్ట్ర సాధన కోసం నిరంతరం పరితపించారని, మలి దశ తెలంగాణ ఉద్యమం లో ఆయన పాత్ర మరువలేనిదని ప్రత్యేక తెలంగాణ ఉద్యమాన్ని 6 దశాబ్దాలు సజీవంగా ఉంచిన ఘనత ఆయనకే దక్కుతుందని మేయర్ అన్నారు.ఈ కార్యక్రమం లో ఇన్చార్జి అదనపు కమిషనర్ కృష్ణారెడ్డి సిటీ ప్లానర్ శైలజ టి పి ఆర్ ఓ కోలా రాజేష్ కుమార్ గౌడ్ డిప్యూటీ కమిషనర్ ప్రసన్న రాణి ఏ సి పి ఖలీల్ జే ఏ ఓ జగదేశ్వరి సూపరిండెంట్ లు బాకం సంతోష్ ఆనంద్ తదితరులు పాల్గొన్నారు.




# డిజిపి చేతుల మీదుగా ప్రశంస పత్రాలు అందుకున్న పోలీస్ అధికారులు

(మొదటి తరువాయి)

తరంగాలు ప్రతినిధి/వరంగల్:హత్య కేసుల్లో నిందితులకు జీవిత ఖైదు శిక్ష పడటానికి కృషి చేసిన ఇద్దరు ఇన్స్ స్పెక్టర్లతో పాటు గతంలో వరంగల్ లో పనిచేసిన ఏసీపీ ఎస్. ఐలకు డిజిపి చేతుల మీదుగా మంగళవారం ప్రశంస పత్రాలను అందజేశారు.హైదరాబాద్ లోని రాష్ట్ర పోలీస్ ప్రధాన కార్యాలయములో ఏర్పాటు రాష్ట్ర డిజిపి జితేందర్ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన పోలీస్ అధికారుల సమావేశంలో రాష్ట్ర వ్యాప్తంగా వివిధ హత్య కేసుల్లో నిందితులకు జీవిత ఖైదు శిక్ష పడటంలో కేసు దర్యాప్తు అధికారి ప్రతిభ కనబరిచిన పోలీస్ అధికారులకు రాష్ట్ర డిజిపితో పాటు పోలీస్ ఉన్నతాధికారుల చేతుల మీదుగా పోలీస్ అధికారులు, పబ్లిక్ ప్రాసిక్యూటర్లు ప్రశంస పత్రాలను అందుకున్నారు. ఇందులో భాగంగా 2020 సంవత్సరంలో హాసన్ పర్తి పోలీస్ స్టేషన్ పరిధిలో జరిగిన హత్య కేసులో అప్పటి స్టేషన్ ఇన్స్ స్పెక్టర్ ప్రస్తుతం సిసి ఆర్ బి గా పనిచేస్తున్న శ్రీధర్ రావు తో కోర్టులో పోలీస్ తరుపున అడిషనల్ పబ్లిక్ ప్రాసిక్యూటర్ రాజమల్లారెడ్డికి అలాగే మడికొండ పోలీస్ స్టేషన్ పరిధిలో 2021 సంవత్సరంలో జరిగిన హత్య కేసులో అప్పటి మడికొండ ఇన్స్ స్పెక్టర్ ప్రస్తుతం మామనూర్ పోలీస్ స్టేషన్ ఇన్స్ స్పెక్టర్ రవికుమార్, వాదనలు వినిపించిన అడిషనల్ పబ్లిక్ ప్రాసిక్యూటర్ డిప్యూటీ డైరెక్టర్ ఆఫ్ ప్రాసిక్యూషన్స్ సత్యనారాయణ రెడ్డి తో పాటు చెన్నారావు పేట్ పోలీస్ స్టేషన్ పరిధిలో 2016లో జరిగిన హత్య కేసులో అప్పటి నర్సంపేట ఏసీపీ ప్రస్తుతం అడిషనల్ ఎస్పీ బోనాల కిషన్, అప్పటి చెన్నారావుపేట ఎస్. ఐ ప్రస్తుతం తొర్రుర్ ఎస్. ఐ జగదీశ్ తోపాటు పబ్లిక్ ప్రాసిక్యూటర్ మర్రి వాసుదేవ రెడ్డి లకు రాష్ట్ర డిజిపి చేతుల మీదుగా ప్రశంస పత్రాలను అందుకున్నారు.ఈ సందర్భంగా ప్రశంస పత్రాలు అందుకున్న పోలీస్ అధికారులు, పబ్లిక్ ప్రాసిక్యూటర్లను పోలీస్ కమిషనర్ అంబర్ కిషోర్ అభినందించారు.



# వరంగల్ సమగ్ర అభివృద్ధికి ప్రత్యేక చర్యలు

(మొదటి తరువాయి) శాఖ మంత్రి కొండా సురేఖ తో కలిసి సమీక్ష నిర్వహించారు. సుధీర్ఘంగా నాలుగు గంటలపాటు జరిగిన ఈ సమావేశంలో స్మార్ట్ సిటీ, భద్రకాళి దేవస్థానం, మెగా టెక్స్ టైల్ పార్కు, వరంగల్ ఎయిర్ పోర్టు, నర్సంపేటలో ప్రభుత్వ మెడికల్ కాలేజీ, సమీకృత రెసిడెన్షియల్ స్కూల్స్ తదితర అంశాలపై చర్చించారు. అంశాలవారీగా అభివృద్ధి పనుల పురోగతి గురించి అధికారులను అడిగి తెలుసుకున్నారు.హైదరాబాద్ నగరానికి ధీటుగా వరంగల్ ను అభివృద్ధి పరచాలన్న కృతనిశ్చయంతో వరంగల్ నగర అభివృద్ధిపై ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ప్రత్యేక దృష్టి సారించారని అన్నారు. వరంగల్ నగర అభివృద్ధికి ప్రభుత్వం తీసుకుంటున్న నిర్ణయాల అమలులో వేగం పెంచాలని, ప్రజలకు అవసరాలకు అనుగుణంగా అభివృద్ధి పనులు చేపట్టాలని అధికారులను ఆదేశించారు. అభివృద్ధి పనుల ఎంపికలో స్థానిక ప్రజాప్రతినిధుల అభిప్రాయాలకు అనుగుణంగానే పనులను చేపట్టాలని అధికారులకు సూచించారు. నాణ్యత ప్రమాణాల విషయంలో ఏ మాత్రం రాజీ పడకూడదని అన్నారు. వరంగల్ ఇన్నర్ రింగ్ రోడ్డు, ఔటర్ రింగ్ రోడ్డు, ఎయిర్ పోర్ట్ ల కోసం



రైతు సంతృప్తి చెందేలా మానవీయ కోణంలో భూసేకరణను చేపట్టాలని అధికారులకు సూచించారు. ఎయిర్ పోర్ట్ భూసేకరణ కోసం ఎయిర్ పోర్ట్ అథారిటి, ఆర్%డ%బి అధికారులతో సమావేశం కావాలని వరంగల్ జిల్లా కలెక్టర్ ను ఆదేశించారు.స్మార్ట్ సిటీ ప్రాజెక్టు కింద చేపట్టిన పనులను ఈ యేడాది డిసెంబర్ 31 వ తేదీ లోగా పూర్తి చేసేలా ప్రణాళికలు తయారు చేసుకోవాలని అధికారులకు సూచించారు. కాళోజీ కళాక్షేత్రం పనులను ఈ నెల 20వ తేదీ నాటికి పూర్తి చేయాలని వచ్చే నెలలో గౌరవ ముఖ్యమంత్రి గారు ప్రారంభిస్తారని తెలిపారు.చారిత్రాత్మక భద్రకాళీ దేవస్థానం అభివృద్ధి పనులను ఆగమ శాస్త్ర ప్రకారం నిర్మాణాలు చేపట్టాలని ఈ విషయంలో తగిన చర్యలు తీసుకోవాలని అధికారులకు సూచించారు. మాడవీధుల నిర్మాణంతో పాటు



ఆలయం చుట్టూ రాతి బేస్మెంట్ నిర్మిస్తున్నట్టు తెలిపారు.కాకతీయ మెగా టెక్స్ టైల్ పార్కు పనులను త్వరితగతిన పూర్తి చేయాలని ఈ టెక్స్ టైల్ పార్కులో ఇప్పటివరకు ఎంతమంది పరిశ్రమల ఏర్పాటుకు ఒప్పందం చేసుకున్నారు, ఎన్ని కంపెనీలకు ఎంత భూములను కేటాయించారు, ఎన్ని పరిశ్రమలు ప్రారంభయ్యాయి, ఎంతమందికి ఉపాధి కల్పించారు వంటి వివరాలను అధికారులను అడిగి తెలుసుకున్నారు. దీనిపై పరిశ్రమల శాఖ ముఖ్య కార్యదర్శి తో సమావేశం ఏర్పాటు చేసి మరింత లోతుగా అధ్యయనం చేయాలని అధికారులను ఆదేశించారు.నర్సంపేట మెడికల్ కాలేజి లో అడ్మిషన్స్ ను ఈ ఏడాది నుంచే ప్రారంభించేలా చర్యలు తీసుకున్న వైద్య శాఖ అధికారులను మంత్రి అభినందించారు. ముఖ్యమంత్రి సమయం తీసుకుని ఈ నెల మూడవ వారంలో ప్రారంభిస్తామని మంత్రి వెల్లడించారు.సీజనల్ వ్యాధులు ప్రబలకుండా మారుమూల ప్రాంతాలలో పేదప్రజలకు వైద్య సేవలు అందేలా డాక్టర్లను అందుబాటులో ఉంచాలని ఆరోగ్య శాఖ కార్యదర్శి డా. క్రిస్టినా చొంగ్తును ఆదేశించారు. ఈ విషయంలో వేగవంతంగా చర్యలు తీసుకోవాలని సూచించారు.ఖమ్మం, వరంగల్ మధ్యలో డంపింగ్ యార్డు ఏర్పాటు చేయాలని ఇందుకు అవసరమైన భూమిని సేకరించాలని అధికారులకు సూచించారు.ఈ సమావేశంలో వరంగల్ జిల్లా ప్రజా ప్రతినిధులు వరంగల్ జిల్లా శాసన సభ్యులు కడియం శ్రీహరి,రేవూరి ప్రకాష్ రెడ్డి,దొంతి మాధవ రెడ్డి, నాగరాజు, శాసనమండలి సభ్యులు పోచంపల్లి శ్రీనివాస్ రెడ్డి, బస్వరాజు సారయ్య, వరంగల్ మేయర్ గుండు సుధారాణి, మున్సిపల్ శాఖ కార్యదర్శి, దాన కిశోర్, ఆరోగ్య శాఖ కార్యదర్శి డా. క్రిస్టినా చొంగ్తు, రోడ్లు, భవనాల శాఖ కార్యదర్శి హరిచందన, సీడీఎంఏ వి.పి. గౌతమ్ తో పాటు వరంగల్, హన్మకొండ జిల్లాల కలెక్టర్ లు డాక్టర్ సత్య శారదా, పి. ప్రావీణ్య, వరంగల్ మున్సిపల్ కార్పొరేషన్ కమిషనర్ డాక్టర్ అశ్వినీ తానాజీ వాఖేడే, సంబంధిత శాఖల ఉన్నత అధికారులు

## తెలంగాణ సిద్ధాంతకర్త, ప్రొఫెసర్ జయశంకర్



పాఠశాల ప్రధానోపాధ్యాయులు రమణారావు

తరంగాలు ప్రతినిధి/వర్ధన్నపేట:తెలంగాణ సిద్ధాంతకర్త ప్రొఫెసర్ జయశంకర్ సార్ తెలంగాణ రాష్ట్ర సాధన కోసం తన జీవితాన్ని త్యాగం చేశారని వర్ధన్నపేట ప్రభుత్వ ఉన్నత పాఠశాల ప్రధానోపాధ్యాయుడు రమణారావు సాధు రమేష్ అన్నారు. మంగళవారం ప్రొఫెసర్ జయశంకర్ పుట్టినరోజు పురస్కరించుకొనిమున్సిపల్ పట్టణ కేంద్రంలోని ప్రభుత్వ ప్రాథమిక పాఠశాల, ఉన్నత పాఠశాలలలో ప్రొఫెసర్ జయశంకర్ సార్ చిత్రపటానికి ప్రధానోపాధ్యాయులు రమణారావు, సాదు రమేష్ లు పూలమాలలు వేసి జయంతి వేడుకలు ఘనంగా నిర్వహించడం జరిగింది. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ జయశంకర్ తెలంగాణ రాష్ట్రం కొరకు ఎంతో తపన పడి రాష్ట్రాన్ని సాధించే నాటికి అమరులైనారు అన్నారు. వారి ఆశ ధ్యాస మొత్తం తెలంగాణ రాష్ట్రం మీదనే ఉండేది అని తెలిపినారు. తుది శ్వాస వరకు తెలంగాణ రాష్ట్రం కొరకే బ్రతికినారు అని అన్నారు.ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు అనిల్, మనుజేందర్ రెడ్డి, కుమారస్వామి, రాజేశ్వరరావు, ప్రాథమిక పాఠశాల ఉపాధ్యాయులు బ్యూలాహ్ బెట్రిస్, రాజకుమారి, అనిత రహీం, శ్రీనివాస్, సురేష్, తదితరులు పాల్గొన్నారు.

## ప్రభుత్వ కళాశాలలో ఘనంగా ప్రొఫెసర్ జయశంకర్ జయంతి వేడుకలు




తరంగాలు ప్రతినిధి/ జఫర్గడ్ :మండల కేంద్రంలోని ప్రభుత్వ జూనియర్ కళాశాలలో ప్రిన్సిపల్ ప్రమోద్ కుమార్ అధ్యక్షతన ప్రొఫెసర్ జయశంకర్ జయంతిని ఘనంగా నిర్వహించడం జరిగింది. ఈ సందర్భంగా కళాశాల పొలిటికల్ సైన్స్ అధ్యాపకుడు పోల్ రాజ్ మాట్లాడుతూ తెలంగాణ ఉద్యమానికి ప్రొఫెసర్ జయశంకర్ చేసిన సేవలను కొనియాడారు. విద్యార్థి లీడర్ నుండి తెలంగాణ ఉద్యమ రూపకర్తగా ఎన్నో అవగాహన కార్యక్రమాలను విశ్వవిద్యాలయం మరియు రాష్ట్ర/ దేశ స్థాయిలో ఏర్పాటు చేసి ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ లో తెలంగాణ ప్రాంతం ఏ విధంగా అన్యాయానికి గురి అవుతుందో నీళ్ళు - నిధులు ఉద్యోగాలు ఎలా కోల్పోతుందో ఎన్నో వేదికలపై అందరికీ అర్థమయ్యే విధంగా తెలియజేశారు. నాన్ ముల్కీ గో బ్యాక్, ఇడ్లీ సాంబార్ గో బ్యాక్ అనే నినాదాలు ప్రజలను ఉద్యమం వైపు మళ్లించడానికి తన వంతు కృషిని చేశారు.ఈ కార్యక్రమంలో ఎన్ఎస్ఎస్ ప్రోగ్రాం ఆఫీసర్ రాజు, అధ్యాపకులు తదితరులు పాల్గొన్నారు.

## యువ నేతాజీ ఫౌండేషన్ ఆధ్వర్యంలో 329వ రోజు అన్నదానం



తరంగాలు ప్రతినిధి/వరంగల్:యువ నేతాజీ ఫౌండేషన్ వరంగల్ వారి ఆధ్వర్యంలో వరంగల్ జిల్లాకు చెందిన మార్త అనిల్ కుమార్ పుట్టినరోజు సందర్భంగా మార్త అనిల్ కుమార్-జ్యోతి దంపతుల సహకారంతో స్వయంకృషి మహిళా సొసైటీ వృద్ధాశ్రమం ములుగు రోడ్డు , హనుమకొండ లో ఉన్న వృద్ధులకు 329వ రోజు అన్నదాన కార్యక్రమాన్ని నిర్వహించడం జరిగింది.ఈ కార్యక్రమంలో మార్త అనిల్ కుమార్-జ్యోతి ,మార్త సహస్ర , మార్త సాత్విక , చందు వారి కుటుంబ సభ్యులు యువ నేతాజీ ఫౌండేషన్ వరంగల్ అధ్యక్షులు కొత్తకొండ అరుణ్ కుమార్,వరంగల్ పోలీస్ కానిస్టేబుల్ కన్నె రాజు ( స్విమ్మర్ రాజు )ప్రభుత్వ ఉపాధ్యాయుడు గజ్జెల సుమన్,అలువల పృథ్వి ,బిటుకూరి యాకయ్య , పాలకుర్తి విష్ణు ,ఎస్.కె ముస్తఫా , లీగల్ అడ్వైజర్ రాచకట్ల కృష్ణ ( హైకోర్ట్ అడ్వకేట్ ) సి.ఐ.ఎస్.ఎఫ్ కానిస్టేబుల్ వైనాల రమేష్ , మోడెం రాజశేఖర్ గౌడ్ తదితరులు పాల్గొన్నారు.

## తెలంగాణ సిద్ధాంత కర్త జయంతోత్సవం

తరంగాలు ప్రతినిధి/ జఫర్గడ్ :మండల కేంద్రంలోని మోడల్ స్కూల్ లో ప్రొఫెసర్ కొత్తపల్లి జయశంకర్ జయంతి కార్యక్రమాన్ని నిర్వహించారు. తెలంగాణ ప్రత్యేక రాష్ట్రం కోసం జరిగిన అనేక ఉద్యమాలు పోరాటాల చరిత్రలో తెలంగాణలోని నాలుగున్నర కోట్ల ప్రజల స్వరాష్ట్ర స్వపరిపాల ఆకాంక్షలకు పునాది అనాదిగా నిలిచిన మహానుభావుడు తెలంగాణ జాతిపితగా కీర్తించదగిన తెలంగాణ మేధావి ప్రొఫెసర్ కొత్తపల్లి జయశంకర్ స్మరిస్తూ జయంతి వేడుకలను పాఠశాలలోని సాహిత్య సాంస్కృతిక క్లబ్ కోఆర్డినేటర్ డాక్టర్ మహేందర్ ఆధ్వర్యంలో విద్యార్థుల సమక్షంలో నిర్వహించారు.ఈ కార్యక్రమానికి పాఠశాల ప్రిన్సిపాల్ డి శ్రీకాంత్ మాట్లాడుతూ 1969 తొలిదశ తెలంగాణ ఉద్యమానికి ఆద్యులుగా ఉండి అప్పటినుండి 2001వ సంవత్సరంలో ప్రారంభమైన మలిదశ తెలంగాణ ఉద్యమం



వరకు ప్రధాన భూమిక పోషించి తెలంగాణ రాష్ట్ర సహకారానికి స్ఫూర్తి ప్రదాత అయిన వ్యక్తి ప్రొఫెసర్ జయశంకర్ అని తెలిపారు.ఆయన జీవితం విద్యార్థులకు ఆదర్శనీయమని తెలంగాణ ప్రాంతం ప్రొఫెసర్ జయశంకర్ త్యాగాన్ని చిరస్మరణీయంగా గుర్తించుకోవాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు డాక్టర్ జానీ నాయక్, రేచవేని కిరణ్ కుమార్, కందగట్ల గణేష్,వెంకటేశ్వర్లు ,భూక్య నరేష్, శ్రీనాథ్ ,విద్యార్థిని విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

## ఖిలా వరంగల్ మండల అధ్యక్షునిగా జన్ను గణేష్



తరంగాలు/ఖిలా వరంగల్:ఖిలా వరంగల్ కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షునిగా జన్ను గణేష్ ఏకగ్రీవంగా ఎన్నికయ్యారు. మంగళవారం వర్ధన్నపేట శాసనసభ్యులు కెఆర్ నాగరాజు చేతులమీదుగా కిల వరంగల్ మండల అధ్యక్షునిగా ఎన్నికైన జన్ను గణేష్‌కి నియామక పత్రం అందజేసి శుభాకాంక్షలు తెలియజేశారు.ఈ కార్యక్రమంలో మాల మహానాడు అధ్యక్షులు మన్నె బాబు,జిల్లా జనరల్ సెక్రెటరీ కొమురెల్లి యాదవ్,జిల్లా ఎస్సీ సెల్ వైస్ చైర్మన్ కలకోట్ల రవీందర్,43వ డివిజన్ అధ్యక్షులు చింత ప్రకాష్,మామూనూ ర్ గ్రామ అధ్యక్షులు గంట సత్యనారాయణ రెడ్డి, ఉపాధ్యక్షులు కలకోట్ల భాస్కర్,43వ డివిజన్ యూత్ అధ్యక్షులు కలకోట్ల భాస్కర్,మాజీ డివిజన్ అధ్యక్షులు అక్కలపెల్లి స్పందన, భాషిపాక జాన్సన్, సాంబారి రమేష్,ముఖ్య నాయకులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

## ప్రొఫెసర్ జయశంకర్ అడుగుజాడల్లో నడవాలి

### మాజీ జెడ్పిటిసి మార్గం బిక్షపతి, మండల అధ్యక్షులు తూళ్ల కుమారస్వామి



**తరంగాలు ప్రతినిధి/వర్ధన్నపేట:**తెలంగాణ ఏర్పాటు కోసం తన జీవితాన్నే త్యాగం చేసిన మహానీయుడు ఆచార్య జయ శంకర్ సార్ అని,ఆయన అడుగుజాడల్లో ప్రతి ఒక్కరు నడవాలని మాజీ జెడ్పిటిసి మార్గం బిక్షపతి,మండల అధ్యక్షులు తూల్ల కుమారస్వామి,మున్సిపల్ వైస్ చైర్ పర్సన్ కోమండ్ల హిలేందర్ రెడ్డి అన్నారు. మంగళవారం వర్ధన్నపేట మండల కేంద్రంలోని అంబేద్కర్ జంక్షన్ వద్ద ప్రొఫెసర్ జయశంకర్ సార్ జయంతి వేడుకలు టిఆర్ఎస్ పార్టీ మండల అధ్యక్షులు తుళ్ల కుమార స్వామి ఆధ్వర్యంలో నిర్వహించారు.ఈ సందర్భంగా మాట్లాడుతూ జయశంకర్ సార్ చిత్రపటానికి పూలమాలవేసి నివాళులర్పించారు. అనంతరం వారు మాట్లాడుతూ ప్రొఫెసర్ జయశంకర్ విద్యార్థి దశ నుంచే తెలంగాణకు జరుగుతున్న అన్యాయాల పట్ల, అసమానతల పట్ల తీవ్రంగా పోరాటం చేశారని తెలిపారు. తెలంగాణ సాధనే ఊపిరిగా శ్వాస ఉన్నంతవరకు ఉద్యమించాలని కొనియాడారు.తెలంగాణ రాష్ట్రం కొరకు ఎంతో తపన పడి రాష్ట్రాన్ని సాధించే నాటికి అమరులయ్యారని ఆన్నారు.ఈ కార్యక్రమంలో మున్సిపల్ వైస్ చైర్ పర్సన్ కోమండ్ల హిలేందర్ రెడ్డి, మాజీ జెడ్పిటిసి మార్గం బిక్షపతి,మాజీ ఎంపీపీ నూనె బిక్షపతి,మున్సిపల్ కౌన్సిలర్లు తోటకూరి రాజమణి,భానోత్ అనిత శ్రీను,మాజీ సర్పంచ్ గుగులోత్ గోపాల్ నాయక్,సీనియర్ నాయకులు సిల్వర్ కుమార స్వామి యాదవ్,తుమ్మల యాకయ్య, పట్టణ ఎస్సీ సెల్ అధ్యక్షులు అయితే ఎల్లయ్య,తోటకూరి శ్రీధర్, మాజీ సర్పంచ్ రవీందర్,మైస వీరన్న తదితరులు పాల్గొన్నారు.

## ప్రభుత్వ పాఠశాలకు ఫ్యాన్లు అందజేసిన

### ఎమ్మెల్యే కేఆర్ నాగరాజు



**తరంగాలు ప్రతినిధి/వర్ధన్నపేట:**స్వచ్ఛతనం - పచ్చదనం కార్యక్రమంలో భాగంగా సోమవారం ఐనవోలు మండలం పంతిని గ్రామ ప్రభుత్వ పాఠశాలలో చెట్లు నాటే కార్యక్రమంలో ఎమ్మెల్యే కేఆర్ నాగరాజు పాల్గొన్నారు. ఈ సందర్భంగా పాఠశాల ప్రధానోపాధ్యాయులు, ఉపాధ్యాయులు తరగతి గదిలో ఫ్యాన్స్ లేకి విద్యార్థులు ఇబ్బందులు పడుతున్నారని ఎమ్మెల్యే కేఆర్ నాగరాజు దృష్టికి తీసుకురావడంతో వారు వెంటనే స్పందించి ఇచ్చిన మాట ప్రకారం మంగళవారం ఎమ్మెల్యే కేఆర్ నాగరాజు వారి సొంత నిధులతో ఫ్యాన్స్ తీసుకొని గ్రామ పార్టీ అధ్యక్షుడు మద్దూరి మల్లేశం తో పంపించి పాఠశాల ప్రధానోపాధ్యాయులు, ఉపాధ్యాయులు సమక్షంలో వారికి అందింజేశారు. ఈ సందర్భంగా ప్రధానోపాధ్యాయులు ఉపాధ్యాయులు, విద్యార్థి విద్యార్థినీలు, గ్రామ పార్టీ నాయకులు, కార్యకర్తలు గ్రామ ప్రజానీకం హర్షం వ్యక్తం చేస్తూ ఎమ్మెల్యే కే.ఆర్ నాగరాజు కి కృతజ్ఞతలు తెలియజేశారు.

## విద్యార్థులకు టై,బెల్ట్,బ్యాడ్జీలు బహుకరణ



**తరంగాలు/చెన్నారావుపేట:**చెన్నరావుపేట మండలం కోనాపురం గ్రామంలోని జిల్లా పరిషత్ ఉన్నంత పాఠశాలలో ప్రొఫెసర్ జయశంకర్ సార్ జయంతి వేడుకలు నిర్వహించారు.ఈ సందర్భంగా గ్రామానికి చెందిన ఎట్లా నారాయణరెడ్డి తండ్రి ఎడ్ల నరసింహారెడ్డి జ్ఞాపకార్థంగా విద్యార్థులకు టై, బెల్ట్, బ్యాడ్జీలు బహుకరించారు.అనంతరం పాఠశాల హెచ్ఎం రవీందర్ మాట్లాడుతూ ఆచార్య శ్రీ కొత్తపల్లి జయశంకర్ జీవిత చరిత్ర నేటితరం విద్యార్థులకు స్ఫూర్తిదాయకమని, తెలంగాణ ఆవిర్భంలోనూ కీలక పాత్ర పోషించినటువంటి వ్యక్తి అని, తనను తెలంగాణ సిద్ధాంతకర్తగా కూడా గుర్తింపు పొందాడని తెలిపారు.ఈ కార్యక్రమంలో పాఠశాల హెచ్ఎం రవీందర్, అమ్మ ఆదర్శ పాఠశాల చైర్మన్ వట్టిపల్లి రమ, చిలివేరు చిరంజీవి, ఎడ్ల మధుసుదన్ రెడ్డి, పాఠశాల ఉపాధ్యాయ బృందం, విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

## పోలీస్ కమిషనరేట్ లో ఘనంగా

# జయశంకర్ జయంతి వేడుకలు

**తరంగాలు ప్రతినిధి/వర్ధన్నపేట:**తెలంగాణ సిద్ధాంతకర్త ప్రో. జయశంకర్ జయంతి వేడుకలు వరంగల్ పోలీస్ కమిషనరేట్ కార్యాలయములో ఘనంగా నిర్వహించారు. పోలీస్ పరిపాలన విభాగం భవనం ఆవరణలో ఏర్పాటు చేసిన కార్యక్రమంలో వరంగల్ పోలీస్ కమిషనరేట్ పరిపాలన విభాగం అదనపు డీసీపీ రవి ముందుగా ప్రో. జయశంకర్ చిత్ర పటానికి పూల వేసి నివాళులు





అర్పించారు. ఈ అధికారులు సిబ్బంది ఉదేశ్యస్తూ అదన పు డీసీపీ మాట్లాడుతూ స్వరాష్ట్ర సాధనలో ఒక దిక్సూచిగా నిలిచిన ప్రో. జయశంకర్ జీవితం ప్రతి ఒక్కరికి ఆదర్శం కావాలని తెలిపారు. ప్రో. జయశంకర్ కు నివాళులు అర్పించిన వారి లో అదనపు డీసీపీ సురేష్ కుమార్, ఏసీపీలు అనంతయ్య, డేవిడ్ రాజు,పరిపాలన విభాగం ఎ.ఓ రామకృష్ణతో పాటు ఆర్.ఐలు, ఇన్స్పెక్టర్లు, ఆర్.ఎస్.ఐ లు, పరిపాలన విభాగం, ఇతర పోలీస్ సిబ్బంది, పోలీస్ అధికారుల సంఘం సభ్యులు వున్నారు.

# మహనీయులకు ఘన నివాళి





డాక్టర్ పెరుమాండ్ల రామకృష్ణ

**తరంగాలు ప్రతినిధి/హనుమకొండ:**గద్దర్ ప్రథమ వర్ధంతి, ప్రొఫెసర్ జయశంకర్ జయంతి సందర్భంగా హనుమకొండ లోని అంబేద్కర్ విగ్రహం వద్ద గద్దర్ చిత్రపటానికి,జయశంకర్ విగ్రహానికి డాక్టర్ పెరుమాండ్ల రామకృష్ణ పుల మాలలు వేసి నివాళు లర్పించారు.ఈ సందర్భంగా డాక్టర్ పెరుమాండ్ల రామకృష్ణ మాట్లాడుతూ గద్దర్ తన పాటలతో పోరాటం చేసి తన మాటలతో తుటలాని పేల్చి తన స్వరాన్ని ఉద్యమంగా మార్చి పేదలని ఆదుకోవాలని రాష్ట్రాన్ని అభివృద్ధి పథంలో నడపాలని పేదల పక్షాన నిలబడి పోరాడిన వ్యక్తి మన గద్దర్ మీరు చేసిన ఉద్యమం వృధా కాలేదని మీ ఆత్మ ఎక్కడున్నా శాంతిస్తుందనీ తప్పకుండా మీ ఆశయాలను ముందుకు తీసుకెళ్తామని అన్నారు.జయశంకర్ ఆశయాల ప్రకారం రాష్ట్రాన్ని మరియు ఉద్యమ కారుల ను తప్పకుండ కాంగ్రెస్ ప్రభుత్వం కాపాడుకుంటుందన్నారు.పేదల పక్షాన నిలబడతమని కెసిఆర్ తో ప్రజలకి న్యాయం జరగలేదని అందుకే ప్రజలు రేవంతన్న నాయకత్వం లో కాంగ్రెస్ ప్రభుత్వాన్ని ఏర్పరచారని ప్రతి ఒక్క కాంగ్రెస్ కార్యకర్త ప్రజలకి మంచి చేస్తారని మీరు మమ్మల్ని స్వర్గం నుండి చూస్తున్నారాని మేము నమ్ముతున్నాం అని అన్నారు.అదే విధంగా గడిచిన ఈ కొద్దిరోజుల్లోనే రేవంత్ రెడ్డి నాయకత్వంలో ప్రజాలకి మంచే జరుగుతందని మీరు ప్రజలకి మంచి జరగాలని చాలా కార్యక్రమాలు చేశారని అదే బాటలో ముఖ్యమంత్రి ముందుకు వెళ్తున్నారని ఈ సందర్భంగా డాక్టర్ రామకృష్ణ అన్నారు. ఈ కార్యక్రమం లో రాష్ట్ర నాయకులు ఆరూరి సాంబయ్య, జిల్లా నాయకులు వల్లలా జగన్ ,పులి రాజు, కార్తీక్, అడ్వకేట్ మహేందర్, రాజు, మధు, ఉదయ్, జాఫర్,తదితరులు పాల్గొన్నారు.

## పట్టణ ప్రజలందరూ

# భాగస్వామ్యం కావాలి




**తరంగాలు ప్రతినిధి/వర్ధన్నపేట:** స్వచ్ఛతనం పచ్చదనం కార్యక్రమంలో పట్టణ ప్రజలందరూ భాగస్వామ్యం కావాలని మున్సిపల్ చైర్ పర్సన్ ఆంగోతు అరుణ,కమీషనర్ ఇ. జోనా అన్నారు.వర్ధన్నపేట పురపాలక సంఘం నందు స్వచ్ఛదనం - పచ్చదనం (2)వ రోజు త్రాగునీరు/వర్షపునీటి సంరక్షణ కార్యక్రమంలో భాగంగా పట్టణ పరిధిలో ఉన్న వాటర్ ట్యాంకర్ ల దగ్గర ఉన్న చెత్త చెదారం తో పాటు పిచ్చి మొక్కలను తొలగించారు.అదేవిధంగా మంచి నీటి ట్యాంక్ లను శుభ్రం చేసి బ్లీచింగ్ చేసారు.ఈ కార్యక్రమంలో మున్సిపల్ చైర్పర్సన్ ఆంగోతు అరుణ,కమీషనర్ ఇ. జోనా, వైస్ ఛైర్మన్ కోమండ్ల ఎలెందర్ రెడ్డి,కౌన్సిలర్ సమ్మెట సుధీర్, మేనేజర్ కిరణ్,మున్సిపల్ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.



మొక్కలు తొలగించక ముందు...